నకిరేకల్ : నోములలో పీహెచ్‌సీ ఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

మెరుగైన వైద్య సేవలందించేందుకే ఆరోగ్య ఉపకేంద్రం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, జూలై 4 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నోములలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని నిర్మిస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. సుమారు రూ.20 లక్షలతో ఉపకేంద్ర భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, పిపీఆర్ ఏఈ సంపత్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సామ మల్లమ్మ, నాయకులు సామ రవీందర్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గాదగోని కొండయ్య పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నార్కట్‌పల్లి : మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన 55 కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కొత్తగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.25లక్షలతో నిర్మించనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీడీఓ ఉమేశ్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి :పెండ్లిపాకలలో పూజల్లో పాల్గొన్న రమావత్ రవీంద్రకుమార్

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యేరమావత్ రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, జూలై 4 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని పెండ్లిపాకలలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు రమావత్ తులసీ రాంనాయక్, బొడ్డుపల్లి కృష్ణ, మాజీ మత్స్య శాఖ అధ్యక్షుడు నేనావత్ శంకర్‌నాయక్, పరమేశ్, రాంబాబు, ఎల్లయ్య, కొండల్, వెంకటయ్య, రామాంజనేయులు, సాయిబాబు, హరికృష్ణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

లాలూనాయక్‌కు నివాళి

చందంపేట : మాజీ జడ్పీటీసీ రమావత్ పవిత్ర తండ్రి లాలూనాయక్ 4వ వర్ధంతి పోలేపల్లి బిల్డింగ్‌తండా వద్ద నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ లాలూనాయక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మాహన్మానాయక్, మాజీ జడ్పీటీసీ పవిత్ర, బాలూనాయక్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, మోహన్ కృష్ణ, దస్రూనాయక్, ఇద్దయ్య, శోభన్, గోవర్ధన్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

చందంపేట మండలం గాగిళ్లపురం గ్రామానికి చెందిన కూన సందీప్, చందంపేటకు కొమల్ల అనిల్, పొల్యా నాయక్ తండాకు చెందిన రమావత్ దూల్యా నాయక్, పొల్యా నాయక్ తండాకు చెందిన బద్యానాయక్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.

దేవరకొండరూరల్ : మండలంలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పిల్లి వెంకటయ్య గురువారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్,మాజీ సర్పంచ్ సరితా శ్రీనివాస్‌రెడ్డి, నూతనగంటి సైదమ్మారఘు, మాజీ సర్పంచులు దస్రూనాయక్, ఇద్దయ్య పాల్గొన్నారు.

- చందంపేట(దేవరకొండ): డిండి మండలంలోని గోనబోయిన పల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ అనారోగ్యంతో దేవరకొండలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ రామకృష్ణను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట మల్లయ్య, శ్రీను, తిరుపతయ్య తదితరులున్నారు.

ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలి : బీఆర్ఎస్వీ

మిర్యాలగూడ, జూలై 4: గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ అన్నారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తుండగా పోలీసులు షోయబ్‌ను ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించిందని, వేలాది నోటీఫికేషన్లు విడుదల చేసి విజయవంతంగా పరీక్షలను నిర్వహించిందన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేసే విధంగా చర్యలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో మహేశ్‌నాయుడు, శ్రీకాంత్, దత్తునాయక్ ఉన్నారు.

'టీజీపీఎస్‌సీ ముట్టడిని జయప్రదం చేయాలి'

మిర్యాలగూడ, జూలై 4: నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిర్వహించే టీజీపీఎస్‌సీ ముట్టడిని జయప్రదం చేయాలని సేవాలాల్ సేనా జిల్లా కన్వీనర్ ధనావత్ ప్రకాశ్‌నాయక్ అన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 25వేల మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, గ్రూప్-1 మెయిన్స్‌లో 1:100 పద్ధతిలో తీసుకోవాలని, నిరుద్యోగులకు భృతి అందించాలన్నారు. కార్యక్రమంలో వీరానాయక్, దస్రూనాయక్, రవినాయక్, వెంకటేశ్, చిన్ననాయక్, రమేశ్, నరేశ్, బాబు పాల్గొన్నారు.

కాలుష్యాన్ని అరికట్టాలని వినతి

చిట్యాల, జూలై 4 : మండలంలోని పిట్టంపల్లి, వెలిమినేడు పరిసర గ్రామాల్లో నోష్ లాబ్స్, హూస్టర్ లాబ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలు వెదజల్లుతున్న కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ గురువారం నల్లగొండలోని కాలుష్య నియంత్రణ మండలి అధికారికి కాలుష్య నివారణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు లింగారెడ్డి, కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్యదర్శి శ్రవణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | ఉమ్మడి నల్గొండ : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

కళావిహీనంగా బాల భవన్

- నిరుపయోగంగా సాంస్కృతిక కార్యక్రమాల సామగ్రి
- విధులకు ఉపాధ్యాయుల గైర్హాజరు?
- కొరవడిన పర్యవేక్షణ

స్టోర్ రూమ్‌లో నిరుపయోగంగా పడి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాల సామగ్రి

సీఆర్‌పీఎఫ్‌కు కేటాయించిన నృత్యశాల

నందికొండ, జూలై 4 : విద్యార్థులకు డాన్స్, పెయింటింగ్, సంగీతం లాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇచ్చేందుకు నందికొండలో ఏర్పాటు చేసిన బాల భవన్ కళావిహీనంగా మారింది. అధికారుల నిర్వహణ కొరవడడం, ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరవుతుండడంతో ఇక్కడ కొన్నేండ్లుగా శిక్షణ ఇవ్వడం లేదు. హిల్‌కాలనీలోని బాలభవన్ నుంచి 2020 సంవత్సరం నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనప్పటికీ జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాలకు ఇతర పాఠశాలల నుంచి విద్యార్థులు చేపట్టే కార్యక్రమాలను, తమ విద్యార్థులేనని ఉపాధ్యాయులు తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

నిరుపయోగంగా బాల భవన్‌లోని సామగ్రి

బాలభవన్‌లోని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే సంగీత పరికరాలు, కంప్యూటర్లు, పెయింటింగ్ సామగ్రి, కుట్టు విషన్లు, బీరువాలు, ఇతర సామగ్రిని వాడకపోవడంతో లక్షల విలువ చేసే సామగ్రిని స్టోర్ రూమ్‌లో వేసి నిరుపయోగంగా మార్చారు. నందికొండలో 8 ప్రభుత్వ పాఠశాలలు, 6 ప్రైవేటు పాఠశాలు, పాలిటెక్నిక్ కళాశాల, 1500 మంది విద్యార్థులతో బీసీ గురుకుల పాఠశాలలు కొనసాగుతున్నాయి, అధికారులు, ఉపాధ్యాయులు చొరవ చూపితే ఈ బాలభవన్ ఎంతో మంది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్చుకున్నారు.

5 గురు సిబ్బంది.. లక్షల్లో వేతనాలు

బాల భవన్ నిర్వాహణకు 8 మంది సిబ్బందిని గతంలో ప్రభుత్వం నియమించింది. ఇందులో ఇద్దరు టీచర్లు, ఒక ఆయా పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రస్తుతం 5 మంది సిబ్బందిలో అటెండర్, పర్యవేక్షకులు, డ్రాయింగ్ ఇన్‌స్ట్రక్టర్, టైలరింగ్, డ్యాన్స్ టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఒకరు డిప్యూటేషన్‌పై పోగా మిగిలిన వారు బాలభవన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. వీరు విధులకు గైర్హాజరైతూ నెలలో ఒక్కటి, రెండు సార్లు వస్తూ నెల వారి సంతకాలు చేస్తూ లక్షల్లో వేతనాలు తీసుకుంటున్నట్లు సమాచారం. విధులకు హాజరుపై నమస్తే తెలంగాణ పర్యవేక్షకులను వివరణ కోరగా అందులో పని చేసే ఉపాధ్యాయులు ఒకరిపై మరొకరూ నువ్వు రాలేదంటే, నువ్వు రాలేదు అంటే వాగ్వాదం చేసుకున్నారు. పర్యవేక్షకులు మీరు వాగ్వాదం చేసుకోవద్దని చెప్పినా వినకుండా ఉపాధ్యాయులు ఘర్షణ పడ్డారు.

సీఆర్పీఎఫ్ బలగాలకు నృత్యశాల కేటాయింపు

బాల భవన్ పక్కన ఉన్న బాల విహార్‌ను డ్యామ్ భద్రతకు వచ్చిన సీఆర్‌పీఎఫ్ బలగాలకు కేటాయించారు. బాలభవన్ అధికారులు పట్టించుకోకపోవడం, అక్కడ ఎలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో నృత్యశాలను సీఆర్పీఎఫ్ బలగాలు వినియోగించుకుంటున్నాయి.

ఉపాధ్యాయులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం

బాల భవన్‌లో ఉపాధ్యాయులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ఆరోగ్య పరమైన సమస్యల వల్ల ఓ ఉపాధ్యాయుడు రాకపోవడం, మరో ఉపాధ్యాయురాలు డిప్యుటేషన్‌పై పోయారు. నాకు జిల్లా స్థాయిలోని అధికారుల కార్యక్రమాలు చూడడానికే సమయం సరిపోతుంది. 2020 సంవత్సరం నుంచి ఇక్కడ ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టలేదు. పూర్తిగా జిల్లా స్థాయిలోనే చేపడుతున్నాం. ఉన్నతాధికారులకు ఇక్కడ సమస్యలు తెలియజేస్తాం. బాల భవన్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం.

– బక్కయ్య, బాలభవన్ పర్యవేక్షకులు

హైవే పెట్రోలింగ్ నిర్వహించాలి : ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నార్కట్‌పల్లిలో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

కట్టంగూర్, జూలై 4 : హైవే వెంట దొంగతనాలు జరుగకుండా పగలు, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సిబ్బందిని ఆదేశించారు. చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి పోలీసు స్టేషన్లను గురువారం సందర్శించి పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. రిసిప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్ ఎస్‌హెచ్‌ఓ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను తీర్చాలన్నారు. పగలు రాత్రి పెట్రోలింగ్, బీట్లు నిర్వహించడంతో పాటు బ్లూకోర్ట్స్ , పెట్రో మొబైల్ పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అదుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్నవారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. ప్రమాదాల చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను, కీలకమైన కూడళ్ల వద్ద లైటింగ్, స్పీడ్ నియంత్రణ కోసం మలుపుల వద్ద సూచికలు, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు లాంటి ప్రమాదాల నివారణ చర్యలకు తగు ప్రణాళిక ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, చిట్యాల, నకిరేకల్ సీఐలు నాగరాజు, రాజశేఖర్, ఎస్ఐలు సైదాబాబు, అంతిరెడ్డి, ఎన్. శ్రీను, శివతేజ్, పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

నీట్ కుంభకోణంపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ చేయాలి

- నల్లగొండలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

నల్లగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాల నాయకుల ఆందోళన

రామగిరి, జూలై 4: నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్. టీ.ఏ)శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎన్ఎస్‌యూఐ, డీవైఎఫ్ఐ, పీవైఎల్ సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించగా ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ఇందూరు సాగర్,మల్లం మహేశ్, కమ్మంపాటిశంకర్, బరిగెల వెంకటేశ్, ముదిగొండ మురళి కృష్ణ,తరుణోజు సాయి తేజ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని ఆరోపిం చారు. విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని దిష్టి బొమ్మ దహనం

మునుగోడు: విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. భీమనపల్లి సైదులు, రావుల రమేశ్, కట్టలింగస్వామి, తీగల శశి,చాపల విప్లవ్, యాసరాణి వంశీ, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

మునుగోడు: ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ఓపెన్ ఫోరంలో పాల్గొన్న అధికారులు

అడవిదేవులపల్లి, జూలై 4: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మూడో విడుత విడత ఓపెన్ ఫోరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కరుణాకర్‌రావు మాట్లాడుతూ 1 ఏప్రిల్ 2023 నుంచి 31మార్చి 2024 వరకు జరిగిన పనుల మొత్తం రూ.2,25,36,998 పనులకు మండలంలో 13 గ్రామ పంచాయతీలో గత వారం నుంచి జరిగిన తనిఖీల రికార్డులను అడిషనల్ పీడీ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఉపాధి హామీ పనులపై, నర్సరీల్లో మొక్కల పెంపకంపై ఆయన పంచాయతీ కార్యదర్శులకు, టీఏలకు, ఎఫ్ఏలకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, ఏపీఓ సూరానాయక్, ఎంపీఓ మోసిన్‌బిన్‌అహ్మద్, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, కూలీలు పాల్గొన్నారు.

వనిపాకల పాల సంఘానికి ఎన్నిక నిర్వహించాలని ధర్నా



చిట్యాల : ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, జూలై 4 : మండలంలోని వనిపాకల పాల సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని, పాల సంఘం సభ్యుల వివరాలు తెలపాలని కోరుతూ చిట్యాల పాల శీతలీకరణ కేంద్రం వద్ద ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, రైతులు గురువారం ధర్నా నిర్వహించారు. వనిపాకల పాల సంఘానికి చాలా ఏండ్లుగా సంఘం సభ్యుల వివరాలు తెలపకుండా గోప్యంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. వెంటనే తమకు సంఘం సభ్యుల వివరాలు అందజేయాలని మేనేజర్‌ను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడిపాటి లక్ష్మీనర్సింహ, కట్టగూరి మల్లేశ్, ఏళ్ల వెంకట్‌రెడ్డి, కొమురయ్య, మహిపాల్‌రెడ్డి, లింగస్వామి, గుడిసె యాదయ్య పాల్గొన్నారు.

సభ్యుల వివరాలు అందజేశాం :మేనేజర్

పాల సంఘాల ఎన్నికలకు నార్మాక్స్‌కు ఎలా ంటి సంబంధం లేదని, ఎన్నిక జరిగిన తర్వాత తమకు వివరాలు అందజేస్తారని పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ చెన్నారెడ్డి తెలిపారు. ధర్నా చేసిన వారి విజ్ఞప్తి మేరకు వారికి వనిపాకల పాల సంఘంలో అర్హత ఉన్న సభ్యుల వివరాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

జూన్ 17న ఎన్నిక జరిగింది : జయశ్రీ

నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సభ్యులతో జూన్ 17న పాల సంఘం ఎన్నికలు నిర్వహించి, నిబంధనల ప్రకారం ఇద్దరు కొత్త డైరెక్టర్లను ఎన్నుకొని తనను చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వనిపాకల పాల సంఘం అధ్యక్షురాలు కర్నాటి జయశ్రీ ఉప్పలవెంకట్ రెడ్డి తెలిపారు. నిబంధనల ప్రకారం 21 మంది అర్హత కలిగిన సభ్యులు మాత్రమే ఉన్నారని, ధర్నా చేసిన వారెవరూ పాల సంఘంలో పాలు పోసేవారు కారని ఆమె అన్నారు.

ఎరువుల కొరత లేకుండా చర్యలు

- డీఏఓ శ్రవణ్ కుమార్

నల్లగొండ, జులై 4: జిల్లాలో ఈ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం సరిపోను కేటాయించినందున రైతులు తమకు అవసరమైన ఎరువులు తీసుకెళ్లాలని డీఏఓ శ్రవణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సీజన్‌కు 75,000 ల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు అవసరమైన నేపథ్యంలో ఈ ఎరువులు వ్యవసాయ కమిషనర్ కేటాయించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా ఎరువులు 43 పరపతి సంఘాలు, 57 అగ్రో రైతు సేవా కేంద్రాలు, 38 జిల్లా కో ఆపరేటివ్ సొసైటీలు ద్వారా 1,221 ప్రైవే ట్ డీలర్ల ద్వారా రైతులకు సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 55,502 మెట్రి క్ టన్నుల యూరియా, 6486 మెట్రిక్ ట న్నుల డీఏపీ, 1972 మెట్రిక్ టన్నుల పొటాష్, 1030 మెట్రిక్ టన్నుల సూపర్ 31,801 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు హోల్ సెల్లర్స్, రిటైల్ డీలర్ల వద్ద, కంపనీ వేర్‌హౌస్ గోదాములు వ్యవసాయ పరపతి సంఘాల్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు.

గిరిజన వసతి గృహం పేరు ఆశ్రమ పాఠశాలగా మార్పు

నల్లగొండ, జులై 4: ప్రభుత్వ ఆదేశానుసారం మిర్యాలగూడ గిరిజన బాలికల వసతి గృహాన్ని 2024-25 విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ గిరిజన (బాలికల) ఆశ్రమ పాఠశాలగా కన్వర్షన్ చేసి 3 నుంచి 7వ తరతగతి వరకు ఇంగ్లిష్ మీడియం తరగతులను ప్రారంభించడానికి అనుమతి ఇచ్చినట్లు గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది 3 నుంచి 7వ తరగతుల్లో ఒక్కో తరగతిలో 30 సీట్ల చొప్పున ప్రవేశాలు కల్పించడానికి గిరిజన బాలికలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) అవంతీపురం, మిర్యాలగూడ వారిని సంప్రదించా లన్నారు. వివరాల కోసం 8555 839433 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన ఉండాలి : ఎస్ఐ

కట్టంగూర్, జూలై 4 : గ్రామీణ ప్రాంత ప్రజలు మూఢనమ్మకాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ నన్నెపంగ శ్రీను అన్నారు. మండలంలోని ముత్యాలమ్మ గూడెం గ్రామంలో బుధవారం రాత్రి జాగృతి పోలీసు కళాబృందం సభ్యులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మంత్రాలు, తంత్రాలు, బాల్య వివాహాలపై ప్రజలను చైతన్యం చేయడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సమస్యలతో రైతు ఆత్మహత్య

చందంపేట, జూలై 4: ఆర్థిక సమస్యలతో మనోవేదనకు గురై ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా చందంపేట మండలం యాపల పాయతండాలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులుతెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కేతావత్ మంగ్తా(56) ఇటీవల తనకున్న ఐదు ఎకరాల్లో పత్తి విత్తనాలు విత్తాడు. వర్షాలు కురవకపోవడం, గతంలో చేసిన అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో గురువారం తన పొలంలో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోగా మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు.

ఆర్థిక సాయం

చిట్యాల,జూలై 4 : చిట్యాలకు చెందిన మెకానిక్ ఎస్‌కే ముబిన్ ఇటీవల ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. దాంతో తోటి మెకానిక్‌లు అందరూ మెకానిక్‌ల సంఘం అధ్యక్షుడు బషీర్ ఆధ్వర్యంలో రూ.56, 800లు సేకరించి మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.

ఆర్థిక సాయం అందిస్తున్న మెకానిక్‌లు

దొడ్డి కొమురయ్యకు నివాళి

కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అధికారులు

నల్లగొండ, జూలై 4 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని గురువారం జిల్లా వ్యా ప్తంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్ పాల్గొన్నారు.

- రామగిరి : నల్లగొండ పట్టణంలోని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యాలయంలో వేర్వేరుగా కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఆ పార్టీల జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నెల్లికంటి సత్యం దొడ్డి కొమురయ్య చిత్రపటానిక